# జీవశాస్త్ర బోధనా విధానాల స్వభావం - పరిధి

1. సైన్స్ అనే పదం ఏ భాష నుంచి ఉద్భవించింది?

జ. లాటిన్ భాష

2. సైన్స్ అనే పదం ఏ పదాల నుంచి వచ్చింది?

జ. సైన్సియా లేదా సిరె

3. సైన్స్ అనే పదానికి అర్థం?

జ. జ్ఞానం

4. మన దేశంలో 'వేద' అనే పదానికి అర్థం?

జ. జ్ఞానం

5. ఏ దృష్టిలో విజ్ఞానశాస్త్రం అనేది ప్రయోగాలకు, పరిశీలనలకు పరిమితమై తరగతి గదిలో బోధించే జ్ఞానానికి సంబంధించింది?

జ. సాధారణ దృష్టి

6. క్రమబద్ధం లేదా వ్యవస్థీకరించిన జ్ఞానం అని దేనినంటారు?

జ. విజ్ఞాన శాస్త్రం

7. ఏ శాస్త్రాన్ని మన జీవన విధానంగా భావిస్తారు?

జ. విజ్ఞాన శాస్త్రం

8. ఏ దృక్పథంలో ఆలోచించడం వల్ల విజ్ఞాన శాస్త్రమనేది నిత్య జీవితంతో సంబంధం కలిగి ఉన్నట్లు అర్థమవుతుంది?

జ. విశాల దృక్పథం

9. యదార్థమైన సాక్ష్యాలను ఆధారంగా చేసుకొని విషయ విపులీకరణ చేసే శాస్త్రం?

జ. విజ్ఞానశాస్త్రం

10. విశ్వం గురించి వివరించే ఓ మార్గం?

జ. విజ్ఞాన శాస్త్రం

11. ''విజ్ఞాన శాస్త్రమనేది సంచిత, అంతులేని అనుభవాత్మక పరిశీలనల సమూహం. ఈ పరిశీలనల నుంచి భావనలు, సిద్ధాంతాలు తర్వాత జరిగే అనుభవాత్మక పరిశీలన వల్ల మార్పు చెందడానికి అవకాశం ఉంది'' అని నిర్వచించినవారు?

జ. సైన్స్‌మాన్ పవర్ ప్రాజెక్ట్

12. విజ్ఞానశాస్త్ర పరిశీలన సమూహం నుంచి ఏర్పడేవి?

జ. భావాలు, సిద్ధాంతాలు

13. ప్రయోగాలు, పరిశీలనల నుంచి వృద్ధి పొంది, తర్వాత ప్రయోగాత్మక పరీక్షలు, పరిశీలనలకు ఫలితాన్నిస్తూ తమ మధ్య పరస్పర సంబంధాలు కలిగిన భావనల, భావనా పథకాల శ్రేణులే విజ్ఞానశాస్త్రం'' అని తెలియచేసింది?

జ. జేమ్స్ బి కీనాంట్

15. ఏ దృష్టిలో చూసి విజ్ఞానశాస్త్రమంటే తమ మధ్య సంబంధాలు కలిగిన సూత్రాలు, నియమాలు, సిద్ధాంతాలు, క్రమబద్ధమైన సమాచారం ఉన్న విభాగం అని తెలియచేశారు?

జ. స్తబ్ధ దృష్టి

16. గతిశీల దృష్టిలో విజ్ఞానశాస్త్రమంటే?

జ. ఓ క్రియాత్మకత

17. విజ్ఞానశాస్త్రమనేది నిరంతర పరిశీలన, ప్రయోగం, అన్వయం, నిరూపకాల ద్వారా మన గురించి, విశ్వాన్ని గురించి అవగాహన చేసుకొని, సక్రమంగా సరిదిద్దుకొనే ప్రక్రియ'' అని నిర్వచించింది?

జ. అమెరికన్ అసోసియేషన్ ఫర్ ది అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ సైన్స్

18. అక్స్‌ఫర్డ్ అడ్వాన్స్‌డ్ లెర్నర్స్ డిక్షనరీ ప్రకారం విజ్ఞాన శాస్త్రమంటే?

జ. భౌతిక ప్రపంచాన్ని, ప్రకృతి నియమాలను, సమాజాన్ని పరిశీలించడం ద్వారా సత్యాలను పరీక్షించడం ద్వారా వచ్చిన వ్యవస్థీకరించిన జ్ఞానమే విజ్ఞానశాస్త్రం.

19. విజ్ఞానశాస్త్ర అన్వేషణకు యావత్ భౌతికవశ్యం ముడి పదార్థమే. కేవలం విశ్వం ప్రస్తుత స్వరూపమే కాదు. దాని పూర్వచరిత్ర అందులోని జీవప్రపంచం కూడా'' అని నిరూపించినవారు.

జ. కార్ల్‌పియర్‌సన్

20. విజ్ఞానశాస్త్రమంటే ఓ మాపనం. మాపనం వల్ల మనకు నిర్దిష్టమైన గణనలు, ఫలితాలు లభిస్తాయి. దీని వల్ల ఓ విషయాన్ని స్పష్టంగా, నిర్ధిష్టంగా వివరించవచ్చని అని తెలియచేసినవారు?

జ. అర్హీనియస్

21. పరిశీలించదగిన దృగ్విషయాల మీద ఆధారపడేది?

జ. విజ్ఞానశాస్త్రం

22. తథ్యాలతో పాటు సంభావ్యతలను గురించి తెలిపేది?

జ. విజ్ఞానశాస్త్రం

23. లక్ష్యాత్మకత, స్వీయాత్మకతలపై ఆధారపడి ఉండి, ధృవీకరణకు నిలబడేత శాస్త్రం?

జ. విజ్ఞానశాస్త్రం

24. 'సాపేక్ష సత్యం'' గురించి మాత్రమే మాట్లాడే శాస్త్రం?

జ. విజ్ఞానశాస్త్రం

25. విజ్ఞానశాస్త్రం ప్రతి దృగ్విషయాన్ని మాపనం చేసి సత్యాలను రాబట్టడానికి ఆధారపడేవి?

జ. పరిశీలన ప్రయోగాలు

26. తుది నిర్ణయానికి రావడానికి, సిద్ధాంతాలను రూపొందించడానికి రుజువైన సత్యాలను మాత్రమే అంగీకరించే శాస్త్రం?

జ. విజ్ఞానశాస్త్రం

27. కంటికి కనిపించే విషయాల ఆధారంగా మూలప్రకృతి స్వభావాన్ని అర్థం చేసుకోవడానికి విజ్ఞాన శాస్త్రం నిరంతరం ప్రయత్నిస్తుంది. దీని వల్ల ఏ విలువ పెంపొందుతుంది.

జ. సౌందర్య విలువ

28. విజ్ఞానశాస్త్రాన్ని స్థూలంగా ఎన్ని రకాలుగా విభజించారు?

జ. 3 భౌతిక శాస్త్రం రసాయన శాస్త్రం జీవశాస్త్రం

29. ఆవరణ వ్యవస్థలోని దృగ్విషయాల స్వరూప స్వభావాలను గురించి వివరించే శాస్త్రం?

జ. భౌతికశాస్త్రం

30. మూర్త దశ నుంచి అమూర్త దశ వైపు ప్రయాణించే శాస్త్రం?

జ. విజ్ఞానశాస్త్రం

31. జీవులను గురించి అధ్యయనం చేసే శాస్త్రం?

జ. జీవశాస్త్రం

32. జీవశాస్త్రం అనే పేరును ప్రతిపాదించిన శాస్త్రవేత్త?

జ. లామార్క్

SAKSHI

33. సుమారు ఎన్ని మిలియన్ల సంవత్సరాల క్రితం భూమి మీద జీవం ఆవిర్భవించింది?

జ. 3500

34. జీవశాస్త్రాన్ని ప్రధానంగా ఎన్ని శాఖలుగా విభజించారు? అవి ఏవి?

జ. 3 1) జీవశాస్త్ర ప్రాథమిక శాఖలు 2) జీవశాస్త్ర అనువర్తిత శాఖలు
3) జీవశాస్త్ర సంబంధిత శాఖలు

35. జీవశాస్త్ర ప్రాథమిక శాఖలు?

జ. జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం

36. జీవిలో ఉండే వివిధ అవయవాల నిర్మాణం, వాటి విధులను గురించి తెలిపే శాస్త్రం?

జ. శరీరధర్మ శాస్త్రం

37. జీవుల బాహ్య లక్షణాలను గురించి అధ్యయనం చేసే శాస్త్రం?

జ. స్వరూప శాస్త్రం

38. కణ నిర్మాణం, కణజాలాల గురించి అధ్యయనం చేసే శాస్త్రం?

జ. కణ శాస్త్రం

39. జీవుల్లోని వివిధ అవయవాల కణజాలాలు, వాటి అంతర్గత నిర్వహణ గురించి తెలిపే శాస్త్రం?

జ. అంతర్గత నిర్మాణ శాస్త్రం (Anatomy)

40. జీవులకు, పరిసరాలకు మధ్య సంబంధాన్ని గురించి వివరించే శాస్త్రం?

జ. ఆవరణశాస్త్రం (Ecology)

41. పిండాభివృద్ధి, పెరుగుదల గురించి వివరించే శాస్త్రం?

జ. పిండోత్పత్తి శాస్త్రం (Embryology)

42. జీవ ఆవిర్భావం, జీవ పరిణామం గురించి తెలియచేసే శాస్త్రం?

జ. పరిణామశాస్త్రం (Evolution)

43. జీవుల్లో జరిగే రసాయన చర్యలు, మార్పుల గురించి తెలియచేసే శాస్త్రం?

జ. జీవ రసాయనశాస్త్రం

44. జీవశాస్త్రంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించే శాస్త్రాన్ని ఏమంటారు?

జ. జీవ సాంకేతిక శాస్త్రం

45. సముద్ర జీవుల గురించి అధ్యయనం చేసే శాస్త్రం?

జ. మెరైన్ బయాలజి

46. జీవశాస్త్ర సంబంధిత పదార్థాల గురించి అధ్యయనం చేసే శాస్త్రం?
జ. ఏరోబయాలజి

47. ఓ తెగ లేదా సమూహ జీవుల పుట్టుక పరిణామం గురించి తెలియచేసే శాస్త్రం?
జ. ఫైలోజని

48. జీవశాస్త్ర సంబంధిత శాఖలు?
జ. మెడిసిన్, వ్యవసాయ శాస్త్రం

49. వ్యాధి బారి నుంచి రక్షణ పొంది, తిరిగి ఆరోగ్యం పొందడం గురించి తెలియచేసేది?
జ. మెడిసిన్

50. విజ్ఞాన శాస్త్ర నిర్మాణం అంటే విజ్ఞాన శాస్త్రంలో పరస్పర సంబంధం ఉన్న భావనలు, భావనా పథకాలు'' అన్నది?
జ. జె.బి.కొనాంట్

51. నిర్మాణంలో ఉన్న భవనంతో విజ్ఞాన శాస్త్రాన్ని పోల్చింది?
జ. హెన్రీపోయింకెర్, ఆర్.సి. శర్మ

52. విజ్ఞాన శాస్త్ర ప్రక్రియ, ఫలితాల కలయికనే విజ్ఞాన శాస్త్ర నిర్మాణంగా భావించింది?
జ. ష్వాబ్, పినిక్స్ (1994)

53. విజ్ఞాన శాస్త్ర నిర్మాణాన్ని సంశ్లేషణాత్మక, ద్రవ్యాత్మక నిర్మాణాలు అనే రెండు దృక్కోణాల నుంచి వివరించినవారు?
జ. ష్వాబ్, పినిక్స్

54. విజ్ఞానశాస్త్రం ''ప్రక్రియల'' ఆధారంగా నిర్మితమని తెలిపే నిర్మాణం?
జ. సంశ్లేషణాత్మక నిర్మాణం

55. విజ్ఞానశాస్త్రం 'ఫలితాల' ఆధారంగా నిర్మితమని తెలిపే నిర్మాణం?
జ. ద్రవ్యాత్మక నిర్మాణం

56. అన్వేషణ, ప్రక్రియలు, ప్రయోగాలు, సూత్రాలు విజ్ఞాన శాస్త్ర నిర్మాణంలో దేనికి చెందుతాయి?
జ. సంశ్లేషణాత్మక నిర్మాణం

57. ప్రక్రియలు, సాధనలు, ఆలోచనలు, వైఖరులు ఏ నిర్మాణంలో ముఖ్యాంశాలు?
జ. సంశ్లేషణాత్మక నిర్మాణం

58. విజ్ఞానశాస్త్ర ఉత్పత్తుల సంచిత నిర్మాణం?

జ. ద్రవ్యాత్మక నిర్మాణం

59. యదార్థాలు, సిద్ధాంతాలు, నియమాలు, సాధారణీకరణాలు అనేవి విజ్ఞాన శాస్త్ర నిర్మాణంలో దేనికి చెందుతాయి?

జ. ద్రవ్యాత్మక నిర్మాణం

60. శాస్త్ర ప్రయోగానికి సంబంధించిన ప్రాథమిక నైపుణ్యం?

జ. పరిశీలన

61. పంచేంద్రియాలను ఉపయోగించే నైపుణ్యం?

జ. పరిశీలన

62. వస్తువులు, సంఘటనల గురించి సమాచార సేకరణకు ఉపయోగపడే నైపుణ్యం?

జ. పరిశీలన

63. శాస్త్రీయ పరిశోధనకు కావలసిన సమాచారాన్ని, దత్తాంశాలను సేకరించే ఓ మార్గం?

జ. పరిశీలన

64. భావనలు స్పష్టంగా ఏర్పడడానికి ముఖ్య పాత్ర వహించేది?

జ. వర్గీకరణ

65. సత్యాలను తార్కిక క్రమంలో అమర్చడం ద్వారా దేనిని అభివృద్ధి పరచవచ్చు?

జ. భావనను

66. వర్గీకరణకు ఆధారం?

జ. పరిశీలన, వర్ణన, ఆలోచన

67. పరిశీలన, ఊహ, వర్ణన, ప్రయోగం, అన్వయం అనే నైపుణ్యాల కలయిక?

జ. అన్వేషణ

68. సేకరించిన సమాచారం ఆధారంగాతర్వాత పరిమాణాన్ని ఊహించడాన్ని ఏమంటారు?

జ. ప్రాగుక్తీకరణ

69. జరగబోయే దానిని ముందుగానే ఊహించడాన్ని ఏమంటారు?

జ. ప్రాగుక్తీకరణ

70. ప్రాగుక్తీకరణ దేనిపై ఆధారపడి ఉంటుంది?

జ. శాస్త్రీయ పరిశీలనపై

SAKSHI

71. వాతావరణ పరిస్థితుల అనుకూలతను బట్టి పంటల దిగుబడిని చెప్పడం ఏ అంశం?

జ. ప్రాగుక్తీకరణ

72. ముందుగా ఊహించిన పరిష్కారాన్ని ఏమంటారు?

జ. ప్రాక్కల్పన

73. సత్యాన్వేషణలోని పరిశీలనకు విలువ కట్టడానికి ఓ మార్గం?

జ. కొలవడం

74. వస్తువుల లేదా ప్రక్రియల ఖచ్చితత్వాన్ని తెలియచేసేది?

జ. కొలతలు

75. సంశ్లేషణాత్మక నిర్మాణంలోని అంశాలు?

జ. 1) పరిశీలన, 2)వర్గీకరణ, 3) ఆలోచన, 4) ప్రాగుక్తీకరించడం, 5) ప్రాక్కల్పనకు రూపొందించడం, 6) ప్రయోగ నిర్వహణ, 7) వ్యాఖ్యానించుట

76. ద్రవ్యాత్మక నిర్మాణంలో అంశాలు?

జ. యదార్థాలు, భావనలు, సిద్ధాంతాలు, నియమాలు, సాధారణీకరణాలు

77. మారని నిర్వివాదమైన సత్యాన్ని ఏమంటారు?

జ. యదార్థం

78. ఓ పరిశీలన ద్వారా ఏర్పడే ఉత్పత్తి?

జ. యదార్థం

79. 'మనసులో ఏర్పడే చిత్రం' అని ఏ అంశాన్ని అంటారు?

జ. భావన

80. 'జ్ఞానం అంతా భావనల ద్వారానే ఏర్పడుతుంది. సత్యాల ద్వారాభావనలు ప్రతిపాదిస్తారు' అన్నది?

జ. సోక్రటీస్

81. పరస్పర సంబంధం కలిగిన యదార్థాల్లో ఉన్న సామాన్య లక్షణాన్ని తెలియచేయడమే?

జ. సాధారణీకరణం

82. సత్యాలను స్థిరీకరించడంలో ఉపయోగపడేది?

జ. సూత్రం

83. రెండు యదార్థాల లేదా వస్తువుల మధ్య ఉన్న సాధారణ సంబంధాన్ని వివరించేది?

జ. సూత్రం

84. పరిశీలన, వర్గీకరణ, సమాచార ప్రసరణ, ప్రాగుప్తీకరణ, ప్రయోగ నిర్వహణ వల్ల ఏర్పడేవి?

జ. సూత్రీకరణ లేదా సూత్రాలు

85. నిరూపించకపోయినా బలమైన సాక్ష్యాల ఆధారంగా ఉన్న పరిస్థితులను వివరించే ప్రతిపాదన?

జ. సిద్ధాంతం

86. 'సత్యాల మధ్య సంబంధాన్ని అర్థవంతమైన రీతిలో వివరించే ఓ మార్గం సిద్ధాంతం' అని అన్నది?

జ. గుడ్, హాల్

87. సిద్ధాంతం, సంఘటనల మధ్య సంబంధాన్ని స్పష్టపరుస్తుంది అని చెప్పినవారు?

జ. మాథ్‌సన్ (Matheson)

88. సమస్యా సాధనకు తాత్కాలిక పరిష్కార మార్గాన్ని సూచించేది?

జ. ప్రాక్కల్పన

89. 'పరిశీలించిన సంఘటనల మధ్య ఉన్న సంబంధాల గురించి ప్రాథమిక భావన''?

జ. ప్రాక్కల్పన

90. పరిశోధకునికి, లక్ష్యాత్మకత పరిశీలన, వ్యాఖ్యానాత్మక సమర్థతను పెంపొందించేది?

జ. ప్రాక్కల్పన

91. ప్రాక్కల్పన రకాలు?

జ. 1) శూన్య ప్రాకల్పన, 2) ప్రకటనాత్మక ప్రాక్కల్పన, 3) ప్రాగుక్తి ప్రాక్కల్పన, 4) ప్రశ్న ప్రాక్కల్పన

92. 'శాస్త్ర నియమం అంటే నిరూపించిన సాధారణీకరణం' అని తెలిపింది?

జ. కొలంబియా ఎన్‌సైక్లోపిడియా

93. ''క్రమంగా ఏర్పడే సంఘటనల వర్ణనం'' అని దేనినంటారు?

జ. నియమం

94. భారతదేశంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా అధిక ఆహారోత్పత్తికి దోహదపడినవి?

జ. 1) హరిత విప్లవం-వ్యవసాయం 2) నీలి విప్లవం-సముద్ర వనరులు
3) శ్వేత విప్లవం - పాడి పరిశ్రమ

95. చాలా విస్తారంగా పరీక్షించిన సప్రమాణత నెలకొల్పిన సిద్ధాంతాన్ని ఏమని భావిస్తారు?

జ. నియమం

96. దేన్ని వినియోగించి అంతరిక్ష యానంలో ఆవరణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోగలుగుతున్నారు?

జ. క్లోరెల్లా